

RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువతి యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | గురువారం 7, మే 2026 | సంపుటి :16 సంచిక :42 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



2 లో..

## తెలంగాణలో పలు నామినేటెడ్ పోస్టుల భర్తీ

తెలంగాణ రాష్ట్రంలో పలు నామినేటెడ్ పోస్టుల భర్తీకి రేవంత్ రెడ్డి సర్కార్ శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం 17 కార్పొరేషన్లకు చైర్మన్లతోపాటు వైస్ చైర్మన్లను నియమించింది. మరికొన్ని కార్పొరేషన్ల చైర్మన్ల భర్తీని ఈ ఏడాది జులైలో చేపడతామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు.



# విజయ్‌కు గవర్నర్ ఆహ్వానం..

# ప్రమాణ స్వీకారానికి రాహుల్ గాంధీ

### కాంగ్రెస్ శాసనసభా పక్షం టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతు

### చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకారం



తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి. తమిళనాడు కాంగ్రెస్ శాసనసభా పక్షం టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతు తెలుపుతూ విజయ్‌ను బుధవారం ఉదయం కలిసింది. ఈ నేపథ్యంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో విజయ్ కలుసుకోనున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. ఈ విషయాన్ని గవర్నర్ సైతం ధ్రువీకరించారు. ఈనెల 7న చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకారానికి విజయ్ పార్టీ సన్నాహాలు చేస్తుండగా, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఈ ప్రమాణస్వీకారానికి హాజరయ్యే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.



వార్త 2లో




## భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ నియామకం చెల్లదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు

తెలంగాణ రాష్ట్ర భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ బి. శివధర్ రెడ్డి నియామకం చెల్లదంటూ హైకోర్టులో టి. ధన్‌పాల్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఆయన నియామకంపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 559పై స్టే విధించాలని హైకోర్టుకు ఆయన విజ్ఞప్తి చేశారు. 2

# కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ బోగస్..



- రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం
- ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి
- రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు.. రెన్యూవల్ సీఎం
- బడేభాయ్ చెప్పినట్లుగా.. చోటేభాయ్ ఆడుతున్నారు
- కాంగ్రెస్.. కరోనా కంటే డేంజర్
- మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు

వార్త 2లో

సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఈరోజు(బుధవారం) వరంగల్ జిల్లాలో జరిగిన బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.



2

## బీజేపీ నెక్స్ట్ టార్గెట్ తెలంగాణే..

### రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు శాపనార్థాలు
### మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్



2

## కేటీఆర్ వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్



2

## కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం: సీతక్క

## కెటిఆర్‌కు బండి సంజయ్ కరెక్ట్: అద్దంకి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంఎల్ఏ కెటిఆర్ దిగజారి మాట్లాడుతున్నారని ఎంఎల్ సి అద్దంకి దయాకర్ విమర్శించారు. కెటిఆర్ కౌంటర్ కు అద్దంకి రీకౌంటర్ ఇచ్చారు. మాజీ సిఎం కెసిఆర్ గురించి కాంగ్రెస్ నేతలు మర్యాదగా మాట్లాడాలని కెటిఆర్ అంటున్నారని, కానీ సిఎం రేవంత్‌పై కెటిఆర్ మర్యాద ఎందుకు మరిచారని ప్రశ్నించారు.



2



2

## రిచ్ కిడ్స్ ట్రాప్ అండ్ రేప్ కేస్ లో సంచలన నిజాలు వెలుగులోకి

# తెలంగాణలో పలు నామినేటెడ్ పోస్టుల భర్తీ

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో పలు నామినేటెడ్ పోస్టుల భర్తీకి రేవంత్ రెడ్డి సర్కార్ శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం 17 కార్పొరేషన్లకు చైర్మన్లతోపాటు వైస్ చైర్మన్లను నియమించింది. మరికొన్ని కార్పొరేషన్ల చైర్మన్ల భర్తీని ఈ ఏడాది జులైలో చేపడతామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు.

బ్రహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్: బస్వరాజు శ్రీనివాస్
కమ్మ కార్పొరేషన్ చైర్మన్: బండి రమేశ్
వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్: గట్టు తిమ్మప్ప
యాదవ కార్పొరేషన్ చైర్మన్: రఘునాథ్ యాదవ్
వడ్డెర కార్పొరేషన్ చైర్మన్: గుంజా రేణుక
హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్: దూడెం వెంకట రమణ
లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్: చరణ్ కౌశిక్
తెలుగు అకాడమీ చైర్మన్: ప్రొఫెసర్ వెంకట రమణ
వాషర్ మెన్ – డాక్టర్ అజయ్ కుమార్
గీత కార్మిక – చంద్ర శేఖర్ గౌడ్
పెరిక – గొంగరి వెంకటేశర్లు
మేర – సంగ వెంకట్ రాజం
మున్నూరు కాపు – బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి
పద్మశాలి – గూడూరి శ్రీనివాస్
వెలమ – జువ్వాడి నర్సింగ్ రావు

# విజయ్‌కు గవర్నర్ ఆహ్వానం.. ప్రమాణ స్వీకారానికి రాహుల్ గాంధీ

**కాంగ్రెస్ శాసనసభా పక్షం టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతు**

**7న చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకారం**

చెన్నై: న్యూస్‌వార్ ప్రతినిధి



తమిళనాడులో విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి. తమిళనాడు కాంగ్రెస్ శాసనసభా పక్షం టీవీకే ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతు తెలుపుతూ విజయ్‌ను బుధవారం ఉదయం కలిసింది. ఈ నేపథ్యంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో విజయ్ కలుసుకోనున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. ఈ విషయాన్ని గవర్నర్ సైతం ధ్రువీకరించారు. ఈనెల 7న చెన్నైలోని జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకారానికి విజయ్ పార్టీ సన్నాహాలు చేస్తుండగా, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఈ ప్రమాణస్వీకారానికి హాజరయ్యే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

**వేగంగా పరిణామాలు**

టీవీకేకు మద్దతు ఇవ్వాలని విజయ్ నేరుగా కాంగ్రెస్ కేంద్ర నాయకత్వాన్ని కోరినట్టు ఆ పార్టీ ఎంపీ, సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ తెలియజేయడంతో పార్టీ తమిళనాడు శాసనసభాపక్షం బుధవారం చెన్నైలో సమావేశమైంది. ఈ సమావేశంలో టీవీకేకు మద్దతు తెలపాలని నిర్ణయం తీసుకున్నారు. దీనిని ఏఐసీసీ తమిళనాడు ఇన్‌చార్జి గిరీశ్ చోడంకర్ అధికారికంగా ప్రకటించారు. అనంతరం చెన్నైలోని టీవీకే ప్రధాన కార్యాలయంలో విజయ్‌ను కాంగ్రెస్ నేతలు కలుసుకుని మద్దతు తెలియజేశారు. తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు 108 సీట్లలో గెలుపు అవసరం కాగా, టీవీకే 108 సీట్లు గెలుచుకుంది. 5 సీట్లు గెలిచిన కాంగ్రెస్ మద్దతు ప్రకటించడంతో ఆ బలం 113కు చేరింది. పాట్టాలి మక్కల్ కట్టి (పీఎంకే) నుంచి ఎంపికైన నలుగురు ఎమ్మెల్యేలు కూడా విజయ్‌ను ఆయన నివాసంలో కలిసారు. కాగా, తలో రెండు స్థానాలు గెలిచిన సీపీఐ, సీపీఐ, వీసీకేతో పాటు ఒక చోట గెలిచిన ఐయూఎంల్ కూడా టీవీకేకు మద్దతిచ్చే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

# భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ నియామకం చెల్లదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ బి. శివధర్ రెడ్డి నియామకం చెల్లదంటూ హైకోర్టులో టి. ధన్‌పాల్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఆయన నియామకంపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 559పై స్టే విధించాలని హైకోర్టుకు ఆయన విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక డీజీపీ నియామకంపై గతంలో దాఖలు చేసిన పిటిషన్‌కు అనుబంధంగా కొత్త అప్లికేషన్‌ను పిటిషనర్ కోర్టులో దాఖలు చేశారు.సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా డీజీపీ నియామకం జరిగిందని తన పిటిషన్‌లో ధన్‌పాల్ రావు స్పష్టం చేశారు. యూపీఎస్సీ నుంచి అర్హుల జాబితా తీసుకోలేదని పిటిషన్‌లో ఆయన ఆరోపించారు. ఆ పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే.. డీజీపీగా నియామకం జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. చీఫ్ సెక్రటరీ ర్యాంకులో ఆయనను నియమించడంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ బోగస్..

**రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం**

**ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి**

**రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం**

**బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారు**

**కాంగ్రెస్.. కరోనా కంటే డేంజర్**

**మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు**

వరంగల్, న్యూస్‌వార్ ప్రతినిధి



సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఈరోజు(బుధవారం) వరంగల్ జిల్లాలో జరిగిన బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

**నా సవాల్ స్వీకరించాలి..**

ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ నేతలకు రైతన్నల ప్రతాపం చూపించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఒక్క ఊరిలోనైనా సంపూర్ణంగా చేసిందని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ సవాల్‌ను రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారో లేదో చెప్పాలని అన్నారు. సమ్మక్క – సారలమ్మ జాతరలో రూ.70 కోట్ల విషయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా రేవంత్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఇన్నాళ్లూ చేసినవి తప్పుడు ఆరోపణలని తేలిపోయిందని.. ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. మేడిగడ్డను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి పేల్చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. కానీ యూరియా బస్తాలు ఇచ్చేది మాత్రం తెలియదని కేటీఆర్ విమర్శించారు.

**కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ బోగస్..**

బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. కానీ యూరియా బస్తాలు ఇచ్చేది తెలియదా అని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలో బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారని సెటైర్లు గుప్పించారు. రాహుల్‌గాంధీ గతంలో వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో సభ పెట్టారని ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాడు మాట్లాడిన స్పీచ్ సభలో ప్రదర్శించామని.. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో 34హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ చెప్పిన రైతు డిక్లరేషన్ ఒక బోగస్ పత్రం, చిత్తుకాగితమని విమర్శించారు. ఒట్టుపెట్టి ఓట్లు అడిగి రేవంత్‌రెడ్డి నయవంచన చేశారని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ రైతు సదస్సు పెడితే అక్కడ మైగా రైతు మేళా పెట్టారని ఎద్దేవా చేశారు. అది మెగా రైతు మేళా కాదని.. దగా రైతు మేళా అని విమర్శించారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఫొటోలు పోలీసుస్టేషన్ల దగ్గర గోడలపై అతికించి... వీళ్లు దొంగలని రాయాలని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్.. కరోనా కంటే డేంజర్ అని సెటైర్లు గుప్పించారు. అన్నదాతలందరికీ రైతు బీమాను ఇవ్వని దుర్మార్గుడు రేవంత్‌రెడ్డి అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు.

# కేటీఆర్ వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్

హనుమకొండ, న్యూస్‌వార్ ప్రతినిధి

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఖండించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యలు 'దయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉన్నాయని ఎద్దేవా చేశారు. శనివారం జరిగిన బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సుపై నాయిని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక నకిలీ విత్తనాలు అమ్మే ముఠా అని, వారి హయాంలో 7 వేల మంది రైతులు మరణించారని ఆయన గుర్తుచేశారు. రైతులపై ఎఫ్ఐఆర్ చేయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, రైతులను నట్టేట ముంచిన చరిత్ర వారిదని ధ్వజమెత్తారు. ధరణి పోర్టల్‌ను అడ్డంపెట్టుకుని రాష్ట్ర సంపదను దోచుకున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ మాట్లాడుతూ' స్క్రిప్ట్ రాసిస్తే చదవడం కాదు, దమ్ముంటే ఆధారాలతో మాట్లాడాలి. రాహూల్ గాంధీని విమర్శించే స్థాయా నీది?. ఒకప్పుడు మీ కుటుంబం సోనియా గాంధీ చుట్టూ తిరిగారు. కేటీఆర్ వెంట ఉన్న వాళ్లంతా దోపిడీదారులే.. నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి హనుమకొండ చౌరస్తాకు వస్తావా? రైతులను నట్టేట ముంచింది బీఆర్ఎస్. నా ప్రశ్నలకు కాదు, ముందు నీ చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వు' అని అన్నారు.

# బీజేపీ నెక్స్ట్ టార్గెట్ తెలంగాణే..

**రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత**

**హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు శాపనార్థాలు**

**మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్**

గజ్వేల్(సిద్దిపేట):

బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించిందని... నెక్స్ట్ టార్గెట్ తెలంగాణే అని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. ఈ నెల 10న ప్రధానమంత్రి మోదీ సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న బహిరంగ సభ నేపథ్యంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీలో బుధవారం నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ఆ యన హాజరయ్యారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. దేశంలో నిర్వహించిన ఐదు రాష్ట్రాల ఎన్నికలతో కుటుంబ పాలనకు కాలం చెల్లిందని నిరూపిం చాయని, బెంగాల్, తమిళనాడులలో కుటుంబ పార్టీలను ప్రజలు ఇంటికి పంపించారన్నారు. చరిత్ర నిర్మాతలు ప్రజలేనని, ప్రజలు అనుకుంటే ప్రళయాన్ని సృష్టించగలరని, ముఖ్యమంత్రులను, మంత్రులను ఓడించి, ఆటోడ్రైవర్‌ను గెలిపించారంటే ప్రజలను తక్కువగా అంచనా వేయవద్దన్నారు. తమిళనాడు ఎన్నికలతో డబ్బులతో ఏదైనా సాధించగలమని భావించే కుటుంబ పార్టీలు బుద్ధి తెచ్చుకోవాలని, అధికారం, అహంకారం, దౌర్జన్యం, బెదిరింపులు, గుండాయిజం, రౌడీయిజం ఎప్పుడూ పనిచేయవని, కేసీఆర్‌ను, మమతా బెనర్జీని అందుకే ప్రజలు ఓడించారని అన్నారు. బెంగాల్‌లో 293 సీట్లలో 206 సీట్లను బీజేపీకి ఇచ్చి సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, 15ఏళ్లు సీఎంగా పనిచేసిన మమత ఓడిపోవడం, పార్టీ నిర్మాణం లేకుండా, సంస్థాగత నాయకులు, డబ్బులు, పరపతి లేకుండా పోటీచేసిన విజయ్ గెలుపొందడంతోనైనా నాయకులు అర్థం చేసుకోవాలన్నారు.నాడు ఎన్టీఆర్, నేడు విజయ్ ప్రభంజనం సృష్టించారని, సామాన్యులను సైతం గెలిపించి ప్రజలు తమ సత్తాచాటారని కొనియాడారు. తెలంగాణలో రెండేళ్లలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారని, రిటైర్మెంట్ ఉద్యోగుల బెనిఫిట్స్ ఇవ్వడం లేదని, ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. రేవంత్ ప్రభుత్వం నిష్క్రియా పర్వతంగా ఉందని, కాంట్రాక్టర్లు బిల్లులు ఇవ్వకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. 50ఏళ్లుగా తెలంగాణ బీజేపీ నాయకులు సంబరాల కోసం ఎదురు చూస్తున్నారని,సంబరాలు చేసుకునే సమయం దగ్గర్లోనే ఉందన్నారు. మోదీ సభకు సిద్దిపేట జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, నాయకులు కప్పర ప్రసాద్, గాడిపల్లి భాస్కర్, సింగం సత్తయ్య, రాంరెడ్డి, జశ్వంత్‌రెడ్డి, పేర్ల శ్రీనివాస్, నందన్‌గౌడ్, మల్లేశ్, అశోక్‌గౌడ్, మనోహర్‌యాదవ్, అశోక్‌యాదవ్ పాల్గొన్నారు.

# కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం: సీతక్క

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు.'రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు.'ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం.. ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క–సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుంటే అదే ప్రజలు బుద్ధి చెప్తారు' అని సీతక్క వెల్లడించారు.

# కెటిఆర్‌కు బండి సంజయ్ కరెక్ట్: అద్దంకి

హైదరాబాద్:

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంఎల్ఎ కెటిఆర్ దిగజారి మాట్లాడుతున్నారని ఎంఎల్ సి అద్దంకి దయాకర్ విమర్శించారు. కెటిఆర్ కౌంటర్ కు అద్దంకి రీకౌంటర్ ఇచ్చారు. మాజీ సిఎం కెసిఆర్ గురించి కాంగ్రెస్ నేతలు మర్యాదగా మాట్లాడాలని కెటిఆర్ అంటున్నారని, కానీ సిఎం రేవంత్‌పై కెటిఆర్ మర్యాద ఎందుకు మరిచారని ప్రశ్నించారు. ఇకపై కెటిఆర్ మాట్లాడిన భాషతోనే సమాధానం చెబుతామని హెచ్చరించారు. కెటిఆర్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ కరెక్ట్ అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏం చేసిందో చర్చిద్దామని సవాల్ విసిరారు. పదేళ్లలో బిఆర్ఎస్ ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. సిబిఐ విచారణ అంటే బిఆర్ఎస్ కు భయం పట్టుకుందని అద్దంకి దయాకర్ ఎద్దేవా చేశారు. కెటిఆర్ తో తిట్ల పోటీకి తాము రెడీగా ఉన్నాయని అద్దంకి దయాకర్ తెలిపారు.

# రిచ్ కిడ్స్ ట్రాప్ అండ్ రేప్ కేస్ లో సంచలన నిజాలు వెలుగులోకి

హైదరాబాద్:

రిచ్ కిడ్స్ ట్రాప్ అండ్ రేప్ కేస్ లో సంచలన నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటి వరకు 25 మంది రిచ్ మైనర్ బాలికలను అర్జున్ అండ్ కో ట్రాప్ చేసినట్టు పోలీసులు గుర్తించారు. పోలీసులకు దొరక్కుండా లీగల్ గా చాలా పగడ్బందీగా అర్జున్ అండ్ కో వ్యవహరించారు. తన స్నేహితులు హర్ష, జతిన్, శ్రీజిత్ ల సెల్ ఫోన్ ల నుండి అమ్మాయిలను అన్నదమ్ములు అర్జున్, రాజీవ్ ట్రాప్ చేశారు. పోలీసులకు దొరికినా తన మీదకు రాకుండా స్నేహితుల ఇన్ స్టా గ్రామ్ లను వాడుకున్నారు. మైనర్లు ట్రాప్ అయ్యాక, వారి తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో వెళ్లి మైనర్లతో లైంగికంగా అర్జున్ పాల్గొన్నాడు. అలా 25 మంది మైనర్ అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేసి అర్జున్ అండ్ రాజీవ్ డబ్బులు వసూలు చేశారు. ఇప్పటి వరకు 40 లక్షలకు పైగా మైనర్ అమ్మాయిల నుండి అన్నదమ్ములు వసూలు చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది.

న్యూస్ వార్
వార్తా పత్రిక

సంపాదకీయం...

# అంతా మోడీ మంత్ర జాలం !

**ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో అద్భుత విజయాలు సాధించిన బీజేపీ "ఇక భారత్ అంతా మోడీ మయం"అన్న నినాదాన్ని ప్రచారం చేస్తోంది. ఇప్పుడీ ప్రయాణంలో పశ్చిమబెంగాల్ అనే అతిపెద్ద అధ్యాయం చేరిందని, మనమంతా 2047లోగా వికసిత్ భారత్‌ను నిర్మిద్దాం " అని సూచిస్తోంది. లేడీ టైగర్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, ప్రజా ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న స్టాలిన్, ఏకైక కమ్యూనిస్టు ప్రభుత్వ ముఖ్యమంత్రి పినరయి విజయన్ లకు ఈ ఎన్నికలు పరాజయం అందించడం సిట్టింగ్ సిఎంలపై ఓటర్లకు ఉన్న అసంతృప్తిని బయటపెట్టాయి. పశ్చిమబెంగాల్‌లో బీజేపీ పాగా వేయడం చారిత్రాత్మక మలుపు అని చెప్పవచ్చు. ఆ రాష్ట్రంలో వామపక్షాలు, తృణమూల్ కాంగ్రెస్ మాత్రమే ఏబై ఏళ్లుగా పాలించాయి. ఇప్పుడు తొలిసారి అక్కడ కాషాయం జెండా ఎగరబోతోంది, ఇక్కడ ఎలాగైనా తన ఉనికిని నిలబెట్టుకోవాలని బీజేపీ ఎంత ప్రయత్నించినా 2016,2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితం దక్కలేదు. 2016లో కేవలం మూడు సీట్లకే పరిమితం కాగా, 2021లో 77స్థానాలనే దక్కించుకుని మమత కంచుకోటను ఛేదించడం అంత సులువుకాదని ఇప్పుడు తన వ్యూహాలను మార్చుకుంది.**

ప్రజల్లో మమతా బెనర్జీకి ఉన్న పాప్యులారిటీని దృష్టిలో పెట్టుకుని ఎక్కడా వ్యక్తిగతంగా ఆమెను విమర్శించకుండా అధికార పార్టీ ఎమ్ఎల్ఎల్లోని అవినీతిని బట్టబయలు చేసింది. 220 నియోజకవర్గాల్లోని టిఎంసి ఎమ్ఎల్ఎలపై ఛార్జిషీట్లు విడుదల చేసి ప్రజల్లోకి తీసుకెళ్లగలిగింది. దీంతో 77 మంది అభ్యర్థులను టిఎంసి మార్చుకోవలసి వచ్చిందంటే బీజేపీ ఏ విధంగా తన వ్యూహంతో ప్రజల్లో ప్రచారం చేసిందో చెప్పవచ్చు. ఈసారి ఎన్నికల్లో మమతా బెనర్జీకి ఎన్నో ప్రతికూలతలు ఎదురయ్యాయి. శాంతిభద్రతల వైఫల్యం, బంగ్లాదేశ్ నుంచి చొరబాట్ల సమస్య, ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం మమత పాప్యులారిటీని మసకబారించాయి. ఓటర్ల జాబితాల్లో దాదాపు 60 లక్షల మంది పేర్లను తొలగించడంపై ఎంత పోరాటం చేసినా కలిసి రాలేదు. ఈసారి మమత వేరు, పార్టీ వేరు, ప్రభుత్వం వేరు అన్న విశ్లేషణ ఓటర్లలో కనిపించింది. రాష్ట్రంలో 70 శాతం ఉన్న హిందూ ఓటర్లను సమీకరించడంలో బీజేపీ విజయం సాధించింది. చారిత్రాత్మకంగా నాలుగోసారి అధికార పీఠాన్ని దక్కించుకోవడానికి సర్వశక్తులూ ధారపోసిన మమతా బెనర్జీ కలలు నెరవేరలేదు . నాయకత్వంలో ప్రపంచం లోనే మొదటిసారి కేరళంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పాటైన కమ్యూనిస్టు ప్రభుత్వం ఇప్పుడు కుప్పకూలడం చెప్పుకోదగిన పరిణామం. 1957 నుంచి కేరళ, పశ్చిమబెంగాల్, త్రిపుర ఇలా 49 ఏళ్లలో ఏదో ఒక చోట వామపక్ష ప్రభుత్వం ఏర్పడుతూ వస్తోంది. ఇప్పుడు అసలు కమ్యూనిస్టు ప్రభుత్వమే దేశంలో చిరునామా లేకుండా మాయమై పోయిందనిపిస్తోంది. కేరళ రాజకీయ చరిత్రను తిరగరాస్తూ దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న ఎల్‌డిఎఫ్ కేరళలో ప్రతి ఐదేళ్లకు ప్రభుత్వాన్ని మార్చే సంప్రదాయాన్ని 2021లో బద్దలు కొట్టి రెండోసారి అధికారం లోకి వచ్చింది. లైఫ్ మిషన్ వంటి పథకాలు అమలు చేసినా రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం తీవ్ర సమస్యగా తయారైంది. పెన్షన్ల పంపిణీలో జాప్యం వంటివి విపక్షాల విమర్శలకు ఆజ్యం పోశాయి. అనుభవజ్ఞులైన , కీలకమైన నేతలు ఐదుగురు పార్టీని విడిచిపెట్టి కాంగ్రెస్ మద్దతు గల యుడిఎఫ్ ఇండిపెండెంట్లుగా తిరుగుబాటు అభ్యర్థులుగా రంగం లోకి దిగడం ఎల్‌డిఎఫ్‌కు తీరని దెబ్బ. 2021 అసెంబ్లీ ఎన్నికల పరాజయం తరువాత యుడిఎఫ్ కొత్త వారికి , యువకులకు అభ్యర్థులుగా రంగం లోకి దింపింది. యుడిఎఫ్ విజయం సాధించడంతో తెలంగాణలో విజయవంతమైన హామీల



నమూనాను కేరళలో అమలు చేయించాలనే ప్రయత్నంలో కాంగ్రెస్ అధిష్టానం ఉంటోంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రముఖ్యమంత్రి స్టాలిన్ టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో 9 వేల ఓట్ల తేడాతో ఓడిపోవడం అనూహ్యమైన మలుపు. కొళత్తూరు నుంచి వరుసగా మూడుసార్లు గెలిచిన సీఎం ఈసారి తనస్తానాన్ని దక్కించుకోలేకపోయారు. 1996తర్వాత స్టాలిన్ ఓడిపోవడం ఇదే తొలిసారి. ఆరు దశాబ్దాలుగా రాష్ట్ర రాజకీయాలకు వెన్నెముకలా ఉన్న డీఎంకే, ఏఐఏడిఎంకే అనే రెండు కూటముల ద్విముఖ ద్రావిడ ఆధిపత్యాన్ని విజయ్ టీవీకే పార్టీ బద్దలు చేసింది. ద్రవిడ దిగ్గజ పార్టీలైనప్పటికీ ఓటర్లలో అసంతృప్తి, విజయ్ స్టార్ ఇమేజీ అనూహ్యమైన ఫలితాలు అందించాయి. తమిళనాడు రాజకీయాల్లోని పాత మూస ధోరణుల నుండి బయటపడటానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని ఈ ఎన్నికలు తెలియజేశాయి. దీర్ఘకాలిక ప్రణాళికతోనే రైతుకు చేయూత ఇక ప్రభుత్వం ఏర్పాటుకు టీవీకే పార్టీకి 118 సీట్లు అవసరమవుతాయి. ప్రస్తుతం 108 సీట్లలో గెలుపు కనిపిస్తోంది. మెజార్టీ తగ్గిన పక్షంలో ఏ పార్టీతో విజయ్ పొత్తులు పెట్టుకుంటారో అప్పుడే చెప్పలేం. మరోవైపు ఈ ఎన్నికల ఫలితాలు విపక్ష కూటమి "ఇండియా"కు ఏమాత్రం ప్రోత్సాహకరంగా లేవు. 2024 లోక్‌సభ ఎన్నికల తరువాత కొద్ది కాలం పాటు ఇండియా కూటమి పుంజుకున్నప్పటికీ తరువాత మొక్కుబడి తంతుగా తయారైంది. ఇండియా కూటమి అంత బలమైనది కాదని, ఒక తాత్కాలిక సర్దుబాటు మాత్రమేనని ఎన్‌డిఎ విమర్శిస్తోంది. బీజేపీ హవా ముందు ఏ పార్టీ నిలబడలేని పరిస్థితి కనిపిస్తోంది. జాతీయ స్థాయిలో బీజేపీని తీవ్రంగా వ్యతిరేకించే బెంగాల్ టైగర్‌మమతా బెనర్జీ, హిందీని వ్యతిరేకిస్తూ ద్రవిడ సిద్ధాంతాన్ని తెరపైకి తీసుకు వచ్చిన ఎంకె స్టాలిన్ ఓటమి చెందడం రానున్న 2029 లోక్‌సభ ఎన్నికలు విపక్ష కూటమికి అగ్నిపరీక్షకానున్నాయి.

# ఉపరితల ద్రోణితో పిడుగులతో కూడిన వర్షాలు

## తెలుగు రాష్ట్రాలకు వర్ష హెచ్చరిక

**విశాఖపట్టణం,**



తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణశాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాబోయే మూడు రోజుల పాటు పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముందని అంచనా వేశారు. అదేవిధంగా తిరుపతి, చిత్తూరు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. పిడుగుపాటు ప్రమాదం ఉన్నందున ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద ఆశ్రయం తీసుకోకూడదని ప్రజలకు సూచించారు. క సోమవారం ప్రకాశం, పార్వతీపురం మన్యం, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచి, పిడుగులు పడినట్లు సమాచారం. రాష్ట్రంలో ఒకవైపు వర్షాలు కురుస్తుండగా, మరోవైపు వేడి కూడా కొనసాగుతోంది. కృష్ణా జిల్లాలో 43.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదవగా, అనేక మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలో కూడా అకాల వర్షాలు కొనసాగుతున్నాయి. సోమవారం పలు జిల్లాల్లో వడగళ్ల వాన కురిసి నష్టం కలిగించింది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇటీవల ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల జిల్లాల్లో గణనీయమైన వర్షపాతం నమోదైంది. కొన్నిచోట్ల 2 నుంచి 7 సెంటీమీటర్ల వరకు వర్షం పడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ అకాల వర్షాల కారణంగా పంటలకు నష్టం కలగొచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిస్థితిని గమనిస్తూ రైతులకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది.





## అన్నిరకాల దౌర్జన్యాలు చేశారు

### తనపై కూడా దాడికి తెగబడ్డారు

### ఫేస్‌బుక్ పేజీలో మమత ఫోన్‌కాల్ ఆడియో

**కోల్‌కతా,**

కౌంటింగ్ సెంటర్‌లో తనపై దాడి జరిగినట్లు మమతా బెనర్జీ పేర్కొన్నారు. టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీతో ఫోన్‌కాల్‌లో ఆమె ఈ ఆరోపణలు చేశారు. మమతా బెనర్జీ మాట్లాడిన ఫోన్ కాల్ ఆడియోను ఎంపీ కళ్యాణ్ బెనర్జీ తన ఫేస్‌బుక్ పేజీలో పోస్టు చేశారు. కౌంటింగ్ వద్ద ప్రవర్తన సరిగా లేదని, తుది రౌండ్ల సమయంలో అక్రమాలు జరిగినట్లు మమతా బెనర్జీ తన ఫోన్ కాల్‌లో పేర్కొన్నారు. భబానీపూర్‌లో తుది రౌండ్ల కౌంటింగ్ మా ప్రాంతానివని, ఆ సమయంలో కొందరు గుండాలు కౌంటింగ్ సెంటర్‌లోకి ప్రవేశించారని, నన్ను కొట్టారని, సీఆర్పీఎఫ్ సహాయంతో మా ఏజెంట్లను తోసేశారని మమతా బెనర్జీ ఆ ఫోన్‌కాల్‌లో ఆరోపించారు. కీలక సమయంలో కౌంటింగ్ హాల్‌లోకి తనను ఎంట్రీ కానివ్వ లేదన్నారు. భబానీపూర్‌లో కౌంటింగ్ పక్రియ థ్రిల్లింగ్‌గా సాగింది. 20 రౌండ్ల కౌంటింగ్‌లో కొన్ని సమయాల్లో అటూ ఇటూ వెళ్లింది. ఆరంభంలో మమతా బెనర్జీ రెండు వేల ఓట్ల మెజారిటీతో ఉన్నారు. ఏడో రౌండ్ సమయానికి ఆమె 17 వేల ఓట్లు ఆధిక్యంలోకి వెళ్లారు. ఇక ఆ సమయంలో టీఎంసీ మద్దతుదారులు దాదాపు సంబరాలు చేసుకున్నారు. ఇక తర్వాత ఫలితాల్లో మార్పు మొదలైంది. 14వ రౌండ్ ముగిసే వరకు మమతా బెనర్జీ ఆధిక్యం నాలుగు వేలకు పడిపోయింది. కొన్ని రౌండ్ల తేడాలోనే నాటకీయంగా బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి ఆధిక్యంలోకి వెళ్లారు. ఆ తర్వాత ఆయన 15,105 ఓట్ల తేడాతో విజయాన్ని నమోదు చేశారు. దీంతో దీదీకి షాక్ ఇచ్చాడు సువేంధు. 16వ రౌండ్ వరకు తానే లీడింగ్‌లో ఉన్నట్లు మమతా బెనర్జీ పేర్కొన్నారు. కానీ తమ పార్టీకి చెందిన కౌంటింగ్ ఏజెంట్లను తొలగించిన తర్వాత మార్పు మొదలైనట్లు ఆమె ఆరోపించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లను సరైన సీలింగ్ లేకుండానే స్ట్రాంగ్‌రూమ్ లకు తరలించారని, తుది రౌండ్ల కౌంటింగ్ సమయంలో కౌంటింగ్ హాల్‌లో టీఎంసీ ప్రతినిధులు లేరని ఆమె పేర్కొన్నారు. చిత్రహింసకు గురిచేసినట్లు మమతా బెనర్జీ ఆరోపించారు. కేంద్రం, బీజేపీ ఆదేశాల ప్రకారమే ఎన్నికల సంఘం, సీఆర్పీఎఫ్, స్థానిక ఎన్నికల అధికారులు వ్యవహరించినట్లు మమతా బెనర్జీ విమర్శించారు. ఓటర్ రోల్స్‌లోనూ అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. బలవంతంగా ఓట్లను చోరీ చేశారన్నారు. అన్ని ఆధారాలను డాక్యుమెంట్ చేశామని, వాటిని కోర్టులో సమర్పించనున్నట్లు తెలిపారు.ఇది బీజేపీ విజయం కాదు, అనైతిక గేమ్ అన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా ఎన్నికల్లో ఆ పార్టీకి కేవలం 81 సీట్లు మాత్రమే వచ్చాయని తేలింది. బీజేపీ 206 స్థానాల్లో విజయ కేతనం ఎగురవేసింది. అయితే భవానీపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సీఎం మమతా బెనర్జీ అనూహ్య రీతిలో ఓటమి పాలయ్యారు.ఈ నేపథ్యంలో ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజా తీర్పును చోరీ చేశారని ఆమె అన్నారు. అనైతిక రీతిలో తనను ఓడించినట్లు ఆమె చెప్పారు.

## సామాన్యులను అక్కున చేర్చుకున్న ఓటర్లు

**కోల్‌కతా,**

పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో ఓ మహిళ విజయం ఆసక్తికరంగా మారింది. భాజపా తరఫున పోటీ చేసిన కలితా మాఝీ అనూహ్యంగా రాజకీయ యవనికపై దూసుకు వచ్చి ఎమ్మెల్యే అయ్యారు. ఓ సామాన్యురాలని చట్టసభకు తీసుకుని వచ్చిన ఘనత బిజెపిదే అని చెప్పకతప్పదు. ఔస్‌గ్రామ్ నియోజకవర్గంలో ఆమె గెలుపొందారు. టీఎంసీ అభ్యర్థిపై 12,535 ఓట్లతో విజయం సాధించారు. మాఝీ.. గతంలో పలు ఇళ్లల్లో పనిమనిషిగా పనిచేశారు. నెలకు రూ.2,500 సంపాదించేవారు. ఆస్తులు, అంతస్తులు లేకపోయినప్పటికీ.. తన మంచితనంతో ఆమె ఇంతటి భారీ విజయాన్ని సాధించడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. గుస్కారా మున్సిపాలిటీకి చెందిన మాఝీ రాజకీయాల్లోకి రాకముందు పలు ఇళ్లల్లో సహాయకురాలిగా పని చేశారు. 2021 ఎన్నికల్లో భాజపా ఆమెకు సీటు ఇవ్వడంతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన అభేదానంద థాండర్ చేతిలో ఓడిపోయారు. అయినప్పటికీ స్థానికులతో ఆమెకున్న సంబంధాలపై విశ్వాసంతో భాజపా మరోసారి తాజా ఎన్నికల్లో అవకాశం ఇవ్వడంతో ఈసారి ఆమె తన నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు. సాధారణ పౌరులు సైతం ఎన్నికల్లో విజయం సాధించవచ్చని నిరూపించారు. మాఝీ విజయం బెంగాల్ రాజకీయాల్లో ఒక నిర్మాణాత్మకమైన మార్పును సూచిస్తోంది.

## రవీంద్రుని జయంతి రోజు ప్రమాణస్వీకారం

### కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై బిజెపి స్పష్టత

### సిఎం అభ్యర్థిని ఎంపికచేయనున్న అధిష్టానం

**కోల్‌కతా,**

పశ్చిమబెంగాల్‌లో మే 9న భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య వెల్లడించారు. నోబెల్ పురస్కార గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ఆ రోజున నూతన సీఎం ప్రమాణస్వీకారం చేస్తారని తెలిపారు. ఠాగూర్ ఆశీర్వాదంతో రాష్ట్రంలో ఒక కొత్త ఆరంభానికి నాంది పలకడానికి ఈ తేదీని నిర్ణయించామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన పనులు చేస్తున్నామన్నారు. కాగా బెంగాల్ ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే విషయంపై స్పష్టత రావాల్సిఉంది. బెంగాల్ ఎన్నికల ఫలితాల అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఈసీ ఉన్నతాధికారులు.. ప్రధాన ఎన్నికల అధికారి మనోజ్ కుమార్ అగర్వాల్‌కు అందజేయ నున్నారు. బుధవారం ఈ అధికారిక పత్రాలను సీఈసీ.. గవర్నర్ ఆర్.ఎన్.రవికి ఇస్తారు. అనంతరం ఆయన రాజీనామా సమర్పించాల్సిందిగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఆహ్వానిస్తారు. కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసేవరకు మమత తాత్కాలిక ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. ఇదిలావుంటే బెంగాల్‌లోని అసన్‌సోల్ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా మూసిఉన్న దుర్గాదేవి ఆలయం సోమవారం తిరిగి తెరుచుకుంది. వివిధ వర్గాల మధ్య ఉద్రిక్తతలు, పరిపాలనాపరమైన ఆంక్షల వల్ల ఈ ఆలయం చాలాకాలంగా మూసేసి ఉంది. దుర్గా పూజ, లక్ష్మీ పూజ వంటి వేడుకల కోసం మాత్రమే దీనిని తెరిచేవారు. తాను గెలిస్తే ఆలయాన్ని తెరిపిస్తానని అసన్‌సోల్ ఉత్తర్ స్థానం నుంచి పోటీ చేసిన భాజపా ఎమ్మెల్యే కృష్ణేందు ముఖర్జీ ప్రజలకు వాగ్దానం చేశారు. చెప్పినట్లుగానే సోమవారం గెలిచిన వెంటనే ఆయన ఆలయాన్ని సందర్శించి పునఃప్రారంభించారు.

## ఒకే ఒక్క ఓటుతో మాజీమంత్రి ఓటమి

### టివికె చేతిలో ఒక్క ఓటుతో

### ఓడిన పెరియకరుప్పన్

**చెన్నై,**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ సృష్టించిన ప్రభంజనంలో పలువురు చిత్తయ్యారు. విజయ్ నేతృత్వంలోని ఆ పార్టీ 108 సీట్లు సాధించి.. అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీగా అవతరలించింది. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. అయితే విజయ్ వేవ్‌లో డీఎంకే నేతలు చెల్లాచెదురయ్యారు. ఆ రాష్ట్ర సహకార శాఖ మాజీ మంత్రి కేఆర్ పెరియకరుప్పన్ అనూహ్య రీతిలో ఓటమిపాలయ్యారు. ఆయన కేవలఅం ఒకే ఒక్క ఓటు తేడాతో ఓటమి చెందారు. తిరుప్పత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమిళగ వెట్రి కజగం పార్టీ నుంచి సీనివాస సేతుపథి పోటీ చేశారు. అయితే తాజా ఫలితాల్లో టీవీకే నేతకు 83, 375 ఓట్లు పోలయ్యాయి. ఇక రెండవ స్థానంలో పెరియకరుప్పన్‌కు 83,374 ఓట్లు పడ్డాయి. చాలా ఆసక్తికరంగా ఈ రేస్ కొనసాగింది. చివరి రౌండ్ వరకు పోటీ నువ్వానేనా అన్నట్లుగా సాగింది. చివరి రౌండ్ కన్నా ముందు రౌండ్‌లో 30 ఓట్ల ఆధిక్యంలో డీఎంకే నేత పెరియకరుప్పన్ ఉన్నారు. కానీ అనూహ్యమైన రీతిలో మాజీ మంత్రికి షాక్ తగిలింది. చివరి రౌండ్‌లో టీవీకే నేత సీనివాస సేతుపథ పుంజుకుని విజయాన్ని నమోదు చేశారు. పెరియకరుప్పన్ కన్నా ఒక్క ఓటు ఎక్కువ ఆర్జించారు. దీంతో టీవీకే నేత థ్రిల్లింగ్ విక్టరీ నమోదు చేశారు. తిరుప్పత్తూరు స్థానం నుంచి పోటీ చేసిన బీజేపీ నేత కేసీ తిరుమరన్ మూడవ స్థానంలో నిలిచారు. ఆయనకు 29,054 ఓట్లు పోలయ్యాయి.

న్యూస్ వార్
వార్తా పత్రిక

## మల్కాపురం గ్రామం మీదుగా ఆర్టీసీ బస్సులు నడిపించండి



**చౌటుప్పల్ మే 6 (న్యూస్ వార్ )**

మల్కాపురం గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మల్కాపూర్ గ్రామం నుండి ఆర్టీసీ బస్సులను నడిచే విధంగా ఏర్పాట్లు చేయాలని వినతి పత్రం సమర్పించిన సందర్భంలో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే గ్రామం నుండి బస్సులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలియజేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గ్రామశాఖ కన్వీనర్ ముదిగొండ వెంకటేష్ , మాజీ ఉప సర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ , సోమ శేఖర్ రెడ్డి , సోమ శ్రీధర్ రెడ్డి, కోహెడ పరశు రాం (రామన్న) , జింకల అంజి, సిగ మహేష్ గౌడ్, వార్డ్ సభ్యులు పొట్లపల్లి శివశంకర్, ఒంటెద్దు రాజు, కొత్త మహేష్, ఈడుదుల రామ్ ప్రసాద్, పల్లెకాడి దర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు



**చౌటుప్పల్ మే 6 (న్యూస్ వార్ )**

వ్యవసాయ మార్కెట్ కమిటీ చౌటుప్పల్ ఆధ్వర్యంలో పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఉబ్బు వెంకటయ్య అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల ఉపయోగం కోసం మార్కెటింగ్ శాఖ రైతులకు టార్పాలిన్ కవర్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, మాశ్చరైజింగ్ మిషన్లు, వడ్లు పట్టే ఆటోమేటిక్ యంత్రాలు అందుబాటులో ఉంచడం జరిగిందని అలాగే మార్కెటింగ్ శాఖ ప్రాముఖ్యత గురించి, రైతుబంధు రైతు బీమా గురించి వివరించారు. వ్యవసాయ ఉద్యానవన శాఖ వారిచే వాణిజ్య పంటల మార్పిడి ఆయిల్ పామ్ సాగు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతులను శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల శ్రీమతిపావని రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పాస్ వైస్ చైర్మన్ చేనగోని అంజయ్య, ఎ డి ఏ వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో నాగరాజు, ఆర్ఐ సుధాకర్ రావు, కో-ఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ శ్రీమతి భాగ్యలక్ష్మి, కోపరేటివ్ సొసైటీ అధికారి సురేష్, ఏఈఓ శ్రీమతి కావ్య, మార్కెట్ కమిటీ సభ్యురాలు శ్రీమతి ఢిల్లీ చంద్రకళ, పబ్బు శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి, సాయిలు, మార్కెట్ కమిటీ కార్యదర్శి వీ రవీందర్, ఏపీఎం యాదయ్య, మార్కెట్ కమిటీ పరిధిలోని రైతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## సహకార సంఘాలకు పాత కమిటీలే కొనసాగింపు



**చౌటుప్పల్ మే 6 (న్యూస్ వార్)**

తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సహకార సంఘాలకు 2025 సంవత్సరంలో ఎన్నుకోబడిన కమిటీలనే పునరుద్ధరించాలని కొత్తగా ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గం వచ్చేంతవరకు పాత కమిటీలను కొనసాగించాలని అధికారులను ఆదేశించినందున రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా సహకార అధికారి యాదాద్రి భువనగిరి గారి ఉత్తర్వులు ఆర్ సి నెంబర్ 263 / 2025 సి ప్రకారం చౌటుప్పల్ సహకార సంఘ చైర్మన్ గా చింతల దామోదర్ రెడ్డి కమిటీ సభ్యులుగా జనగాం అంజయ్య గౌడ్ బాల్యం నర్సిరెడ్డి గుండబోయిన రూపమ్మ దుర్క కృష్ణ పబ్బతి వెంకటయ్య దొడ్డి శ్రీశైలం బొడ్డు పద్మ సప్పిడి వెంకట్ రెడ్డి భూతరాజ్ స్థాయిలో సాయిలు పోనుగోత్ సూర్ దూడి బాలరాజ్ దుబ్బాక శశిధర్ రెడ్డి తిరిగి బాధ్యతలు స్వీకరించారు.

# ఖమ్మంలో అభివృద్ధి దూకుడు... మంత్రి తుమ్మల దిశానిర్దేశంతో ప్రగతి పథం

**20 ఎకరాల్లో వెంకటేశ్వర స్వామి ఆలయానికి మంత్రివర్గ ఆమోదం**

**డీఎఫ్టీతో ఇంటికే మినరల్ నీరు... దేశానికి ఆదర్శ ప్రాజెక్ట్**

**మూడ్నున్నరేళ్లలో రూ.100 కోట్ల అభివృద్ధి పనులు**

**డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ రంగాల్లో విస్తృత పనులు**

**పేదలకు గృహాలు, మౌలిక సదుపాయాల్లో పెరుగుదల**

**తుమ్మల దూరదృష్టి, పట్టుదలతో ఖమ్మం కొత్త దశలోకి**

**మేయర్ పునకొల్లు నీరజ,15 డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణసైదుబాబు..**





ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముందుచూపు, కార్యదక్షతతో అభివృద్ధి దూసుకెళ్తోందని నగర మేయర్ పునుకొల్లు నీరజ, 15వ డివిజన్ రావూరి కరుణా సైదుబాబు పేర్కొన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత మూడున్నర సంవత్సరాల్లో సుమారు రూ.100 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. నగర అవసరాలను ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించడమే విజయానికి కారణమని చెప్పారు. ప్రతి వర్గానికి ప్రయోజనం చేకూరేలా పనులు అమలు చేస్తున్నారని వివరించారు. మౌలిక సదుపాయాల విస్తరణలో మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను క్రమం తప్పకుండా సమీక్షిస్తూ వేగవంతం చేస్తున్నారని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు గణనీయంగా మెరుగుపడుతున్నాయని చెప్పారు. తుమ్మల పట్టుదల వల్లే ఈ మార్పు సాధ్యమైందని స్పష్టం చేశారు.

**టీటీడీ దేవాలయం... ఖమ్మానికి ప్రతిష్ఠాత్మక గుర్తింపు**

ఖమ్మం నగరంలో టీటీడీ ఆధ్వర్యంలో 20 ఎకరాల్లో వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని రావూరి కరుణా సైదుబాబు తెలిపారు. ఈ ఆలయం నగరానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు. భారీ స్థాయిలో భక్తులను ఆకర్షించే ఆధ్యాత్మిక కేంద్రంగా ఇది అభివృద్ధి చెందనుందని చెప్పారు. ఆలయ నిర్మాణంతో పర్యాటక రంగానికి ఊతం లభిస్తుందని వివరించారు. స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఇది దోహదపడనుందని అన్నారు. టీటీడీ ప్రమాణాలతో నిర్మాణం జరగనుందని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ కోసం మంత్రి తుమ్మల ప్రత్యేకంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన ముందుచూపు వల్లే ఖమ్మానికి ఈ గౌరవం దక్కిందని తెలిపారు. అదేవిధంగా టిటిడి బోర్డులో ఈరోజు ఆమోదం తెలిపినందుకుగాను టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు గారికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ

**డీఎఫ్టీ ప్రాజెక్ట్... ఇంటికే మినరల్ నీరు**

దేశంలోనే తొలిసారిగా డీఎఫ్టీ (డ్రింక్ ఫ్రమ్ టాప్) ప్రాజెక్ట్ ఖమ్మంలో ప్రారంభం కానుందని మేయర్ రావూరి కరుణా సైదుబాబు వెల్లడించారు. ఈ పథకం ద్వారా ట్యాప్ తిప్పగానే నేరుగా మినరల్ నీరు అందనుందని తెలిపారు. మొదటగా 15వ డివిజన్ పరిధిలో ఈ ప్రాజెక్ట్ అమలు చేయనున్నట్లు చెప్పారు. అమృత్ పథకం, మునిసిపల్ నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వేలాది కుటుంబాలకు శుద్ధి చేసిన తాగునీరు అందనుందని వివరించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇది కీలక అడుగని అన్నారు. ఆధునిక సాంకేతికతతో నీటి శుద్ధి వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. దేశానికి ఆదర్శంగా నిలిచే ప్రాజెక్ట్‌గా ఇది మారనుందని చెప్పారు. ఈ ప్రణాళిక కూడా మంత్రి తుమ్మల దూరదృష్టి ఫలితమేనని స్పష్టం చేశారు.

**రూ.100 కోట్లతో మౌలిక సదుపాయాల విస్తరణ**

నగరంలో రూ.100 కోట్లకు పైగా నిధులతో డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ రంగాల్లో పనులు కొనసాగుతున్నాయని రావూరి కరుణా సైదుబాబు తెలిపారు. కొత్తగూడెం స్కూల్ నుంచి ఎస్సీ కాలనీ వరకు రూ.50 లక్షలతో డ్రైన్ నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. పశువుల ఆసుపత్రి నుంచి బస్తీ దవాఖానా వరకు డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని వివరించారు. పలు ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోందన్నారు. పీబీ నగర్‌లో విద్యుత్ సౌకర్యం కల్పించారని తెలిపారు. 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఎన్ఎస్పీ కాల్వ వరకు సీసీ డ్రైన్ ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. నగర మౌలిక వసతులు బలోపేతం అవుతున్నాయని వివరించారు. ఈ పనులన్నీ మంత్రి తుమ్మల పర్యవేక్షణలోనే జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

**పేదలకు గృహాలు... సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు**

పేదల కోసం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి త్వరలో పంపిణీ చేయనున్నట్లు మేయర్ రావూరి కరుణా సైదుబాబు తెలిపారు. ఎస్సీ కాలనీలలో సీసీ రోడ్లు, యూజీడీ పనులు చేపట్టినట్లు చెప్పారు. గాంధీ బొమ్మ సెంటర్ నుంచి వైకుంఠ ధామం వరకు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం జరుగుతోందన్నారు. స్కూల్ భవనాలు నిర్మాణంతో విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పుట్టకోట ప్రాంతంలో ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. పుట్టకోట నుంచి అల్లిపురం వరకు బీటీ రోడ్ల నిర్మాణం కొనసాగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర అభివృద్ధి జరుగుతోందని వివరించారు. ఈ మార్పుకు మంత్రి తుమ్మల పట్టుదలే కారణమని తెలిపారు.

**తుమ్మల ముందుచూపుతో ఖమ్మం కొత్త దశలోకి**

ఖమ్మం నగర అభివృద్ధిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషిస్తున్నారని రావూరి కరుణా సైదుబాబు పేర్కొన్నారు. ముందుచూపుతో ప్రణాళికలు రూపొందించడం ఆయన ప్రత్యేకతగా తెలిపారు. ప్రతి పనిని సమయానికి పూర్తి చేయడంలో కార్యదక్షత చూపుతున్నారని చెప్పారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించే నాయకుడిగా ఆయన నిలిచారని వివరించారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటిస్తున్నారని పేర్కొన్నారు. ఖమ్మాన్ని దేశానికి ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. టీటీడీ దేవాలయం, డీఎఫ్టీ వంటి ప్రాజెక్టులు ఆయన దూరదృష్టికి నిదర్శనమని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అభివృద్ధి కొనసాగుతోందన్నారు. తుమ్మల నాయకత్వంలో ఖమ్మం కొత్త శకానికి నాంది పలుకుతోందని స్పష్టం చేశారు.

## బంగారు దుకాణాలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అవసరం

పట్టణంలోని బంగారు దుకాణాలు, స్వర్ణకారుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్‌లోని విరాట్ విశ్వకర్మ సహకార సంఘం కార్యాలయంలో బులియన్ మార్కెట్, స్వర్ణకారులు సంఘం సభ్యులతో కలిసి బంగారు దుకాణాల యజమానులు, స్వర్ణకారులకు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బంగారు దుకాణాలు నేరగాళ్ల లక్ష్యంగా మారే అవకాశం ఎక్కువగా ఉండటంతో ప్రతి షాప్‌లో అత్యాధునిక భద్రతా ఏర్పాట్లు తప్పనిసరి చేయాలని సూచించారు. నాణ్యమైన సీసీ కెమెరాలు, నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటల పర్యవేక్షణ ఉండేలా చూడాలని తెలిపారు. కెమెరాల ఫుటేజ్‌ను నిర్దిష్ట కాలం పాటు భద్రపరచడం, ప్రవేశ-నిష్క్రమణ ద్వారాలు స్పష్టంగా కవరయ్యేలా అమరికలు చేయడం కీలకమని పేర్కొన్నారు.

అలారం సిస్టమ్స్, బలమైన లాకర్లు, యాక్సెస్ కంట్రోల్, మొబైల్ అలర్ట్ సిస్టమ్స్ వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని హెచ్చరించారు. బంగారు దుకాణాలు ఉన్న ప్రాంతాల్లో గస్తీని మరింత బలోపేతం చేయాలని, మొబైల్ పార్టీల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

**సైబర్ మోసాలపై అప్రమత్తం కావాలి**

డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ మోసాలు, ఫేక్ కాల్స్, మెసేజెస్ ద్వారా డబ్బులు దోచుకునే ఘటనలు పెరుగుతున్నాయని ఎస్పీ హెచ్చరించారు. తెలియని లింకులు క్లిక్ చేయకుండా, అనుమానాస్పద కాల్స్‌కు స్పందించకుండా, వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు.

**రోడ్డు భద్రతపై దృష్టి అవసరం**

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రతి పౌరుడు తన భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. “ప్రజా భద్రతే మా ధ్యేయం” అనే నినాదంతో ప్రజలు పోలీసులతో సమన్వయం కలిగి పనిచేయాలని ఎస్పీ కోరారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,